క్లుప్తంగా

ఆలయంలో ప్రత్యేక పూజలు



నల్లబెల్లి: స్థానిక రాజరాజేశ్వరస్వామి దేవాలయంలో యాదాద్రి దేవస్థానం విశ్రాంత అర్చకులు కారంపుడి నర్సింహాచార్యులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా దేవాలయ ధర్మకర్త తిటిపెల్లి రవీందర్ గుప్తా, స్థానిక ఆలయ అర్చకులు శ్రీనివాస శర్మ, పెందోట మురళీ మోహనాచార్యులు సీతారామచంద్రస్వామి దేవస్థానం ధర్మకర్త, అర్చకులు కొండ కృష్ణస్వామిలు పూర్ణకుంభంతో నర్సింహాచార్యులకు స్వాగతం పలికారు. వీరి వెంట వైస్ ఎంపీపీ గందె శ్రీలతశ్రీనివాస్ గుప్తా, పురాం భద్రీనాథ్ దంపతులతో పాటు భక్తులు ఉన్నారు.

ఆలయ గోపురం నిర్మాణానికి విరాళం

పర్వతగిరి: మండలంలోని ఏనుగల్లులోని భక్తాంజనేయస్వామి గుడి గోపురం నిర్మాణానికి గ్రామానికి చెందిన పెరుమాండ్ల మాధవిలక్ష్మీ నారాయణ రూ.10,016 బుధవారం విరాళం అందజేశారు. కార్యక్రమంలో గూడ నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

పర్వతగిరి: మండల కేంద్రానికి చెందిన జర్నలిస్టు కుమారుడు ఇటీవల మృతి చెందగా బుధవారం దశదినకర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జన్ను నర్సయ్య బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట యాలాద్రి, రవీందర్, రవీందర్, శ్రీనివాస్, రాఘవులు, తదితరులు ఉన్నారు.

ఘనంగా పెద్దమ్మతల్లి బోనాలు



నల్లబెల్లి: మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్యదైవం పెద్దమ్మ తల్లి బోనాల పండుగను బుధవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తుల కోలాహలం కొనసాగింది. పిల్లలు, పెద్దలు పెద్దమ్మతల్లికి మొక్కులు చెల్లించేందుకు ఆలయానికి బోనంతో ఊరేగింపుగా తరలివెళ్లారు. మహిళలు బోనాలను నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని, తమ పిల్లాపాలను చల్లంగా చూడాలని వేడుకున్నారు. అంతకుముందు ముదిరాజ్ జెండాను కులపెద్దలతో కలిసి ఆ సంఘం నల్లబెల్లి అధ్యక్షుడు పాండవుల రాంబాబు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు దామ సాంబయ్య, పిట్టల ప్రవీణ్, రావుల రవి, పిట్ల శ్రీకాంత్, పండుగ మధుకర్, కుమార్, రాజయ్య, నరహరి, కుమారస్వామి, శ్రీశైలం, రంజిత్, సాంబయ్య పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి



నర్సంపేట: హైదరాబాద్‌లో ఇందిరా పార్కు వద్ద ఈనెల 7న ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులచే నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మైసి శోభన్ కోరారు. పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో బుధవారం పట్టణ అధ్యక్షుడు చిలపాక బాబు అధ్యక్షతన ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శోభన్ మాట్లాడుతూ 30 ఏళ్లుగా ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణ కోసం పోరాడుతున్నామన్నారు. ధర్నాకు మాదిగ, మాదిగ ఉప కులాలు, విద్యార్థులు, మేధావులు, మహిళలు, కార్యకర్తలు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ ఈదునూరి యాకయ్య, రాష్ట్ర నాయకులు ఆరెపల్లి బాబు, స్వామి, పట్టణ అధ్యక్షుడు చిలపాక బాబు, ఖానాపురం మండల అధ్యక్షుడు నవీన్, ఐలయ్య, నర్సయ్య, మల్లేశ్, అశోక్, పాల్గొన్నారు.

సీఐ బాధ్యతల స్వీకరణ



గీసుకొండ: సీఐగా జి.బాబూలాల్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న సీఐ పవన్‌కుమార్‌ను టాస్క్ ఫోర్స్‌కు బదిలీ చేసిన విషయం తెలిసిందే. బాబూలాల్ గత ఎన్నికల సందర్భంగా ఇక్కడి నుంచి బదిలీపై వెళ్లి తిరిగి గీసుకొండకే బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయనను పోలీసు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు.



ఖానాపురం : పాలకవర్గాన్ని సన్మానిస్తున్న నేతలు



పర్వతగిరిలో..



నల్లబెల్లిలో..

అభివృద్ధిలో ప్రజాప్రతినిధులే కీలకం

గ్రామాల అభివృద్ధి, సంక్షేమం, ప్రజాసేవలో ప్రజాప్రతినిధులే కీలకమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, పలువురు వక్తలు అన్నారు. బుధవారం సంగెం, దుగ్గొండి, నర్సంపేట, ఖానాపురం, నల్లబెల్లి, చెన్నారావుపేట, రాయపర్తి, పర్వతగిరి, వర్ధన్నపేట, నెక్కొండ మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధుల ఆత్మీయ వీడ్కోలు సమావేశాలు జరిగాయి. పలువురు మాట్లాడుతూ నిస్వార్థంతో ప్రజా సేవచేసిన ప్రజాప్రతినిధులను ప్రజలు చిరకాలం గుండెల్లో చోటిచ్చి గుర్తుంచుకుంటారన్నారు. ఐదేళ్ల పదవీకాలం పూర్తి చేసుకున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలను ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఉన్నతాధికారులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమాల్లో జిల్లా ఉద్యానశాఖ అధికారి శ్రీనివాసరావు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



సంగెం : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి



నర్సంపేట రూరల్‌లో..



దుగ్గొండిలో..



వర్ధన్నపేట : టెస్కాబ్ చైర్మన్ మార్నేనిని సన్మానిస్తున్న జెడ్పీటీసీ, ఎంపీపీలు



నెక్కొండ : మాట్లాడుతున్న ఎంపీపీ రమేశ్



రాయపర్తి: సన్మానిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

ఐనవోలు జన్మనిస్తే.. వర్ధన్నపేట రాజకీయ పునర్జన్మనిచ్చింది

- టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు

రాయపర్తి(వర్ధన్నపేట): ఐనవోలు జన్మనిస్తే వర్ధన్నపేట రాజకీయ పునర్జన్మనిచ్చిందని టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు పేర్కొన్నారు. బుధవారం వర్ధన్నపేటలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతు భరోసాపై రైతుల సూచనలు, సలహాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మార్నేని రవీందర్‌రావు మాట్లాడుతూ వర్ధన్నపేట ప్రజల సహకారంతో రాజకీయంగా అంచెలంచెలుగా ఎదుగుతూ జెడ్పీటీసీ, ఎంపీపీ, డీసీసీబీ చైర్మన్ నుంచి రాష్ట్రస్థాయికి ఎదగడానికి కారణం వర్ధన్నపేట ప్రజలేనన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఉషాదయాళ్, చైర్‌పర్సన్ అరుణ, కమిషనర్ జోనా, పీఏసీఎస్ చైర్మన్ రాజేష్‌ఖన్నా, కౌన్సిలర్స్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మార్నేని రవీందర్‌రావు

గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి



డీఎంకు వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

నర్సంపేట : నర్సంపేట డివిజన్ పరిధిలో ఉన్న గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా కార్యదర్శి జన్ను రమేశ్ డిమాండ్ చేశారు. ఏఐఎఫ్‌డీఎస్ ఆధ్వర్యంలో బుధవారం డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లోని పలు గ్రామాలకు పల్లె వెలుగు బస్సులు బంద్ చేయడంతో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నల్లబెల్లి మండలంలోని ముచ్చింపుల, రంగాపురం, నందిగామ, రేలకుంట, ధర్మారావుపల్లి, లెంకపల్లి, బుచ్చిరెడ్డిపల్లె, చెన్నారావుపేట మండలం సూర్యాపేటతండా, గొల్లభామతండా, గొల్లపల్లి, శంకరం తండా, జల్లితండాలకు, నెక్కొండ మండలంలోని సూరిపల్లి, చిన్నకోర్పోలు, పంతులుతండా, లింగగిరి శివారు తండా రూట్లలో బస్సులు నడవక విద్యార్థులు కాలినడకన వస్తూ పాఠశాలలు, కళాశాలలకు వెళ్తున్నారని తెలిపారు. నర్సంపేట డిపో మేనేజర్ స్పందించి డివిజన్ పరిధిలో ఉన్న గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించి విద్యార్థులు ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ ప్రధాన కార్యదర్శి మార్త నాగరాజు, కల్లెపెల్లి రాకేష్, సాంబారి అజయ్, కె.అజిత్, విజయ్, గౌతమ్, రాకేష్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

చెట్లతోనే ప్రాణికోటి మనుగడ



పర్వతగిరి: మొక్క నాటుతున్న జెడ్పీటీసీ సింగ్‌లాల్, తదితరులు



సంగెం : నినాదాలు చేస్తున్న ఏపీఎం కిషన్, మహిళలు, విద్యార్థినులు

సంగెం: చెట్లతోనే భూమిపై ప్రాణికోటి మనుగడ కొనసాగుతుందని ఏపీఎం దుంపేటి కిషన్ అన్నారు. వనమహోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మండల కేంద్రంలో మహిళలు, కస్తూర్బాగాంధీ విద్యాలయం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు. శాంతి మండల సమాఖ్య అధ్యక్షురాలు కల్యాణి, కార్యదర్శి రాజమణి, రేణుక, వీఓ అధ్యక్షులు, సీసీలు, పాల్గొన్నారు.

నాచినపల్లిలో వన మహోత్సవ ర్యాలీ

దుగ్గొండి: మండలంలోని నాచినపల్లిలో వనమహోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఉన్నత పాఠశాల వద్ద ప్రారంభమైన ర్యాలీ గ్రామ ప్రధానవీధుల గుండా తిరుగుతూ జీపీ కార్యాలయం వరకు కొనసాగింది. హెచ్ఎం జ్యోతిలక్ష్మీ, ఆనంద్, ఫీల్డ్ అసిస్టెంట్ జయ, పారిశుద్ధ్యకార్మికులు, విద్యార్థులు పాల్గొన్నారు.



దుగ్గొండి: ర్యాలీ నిర్వహిస్తున్న జీపీ సిబ్బంది

మొక్కలు నాటి సంరక్షించాలి

పర్వతగిరి : ప్రతీ ఒక్కరు విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలని జెడ్పీటీసీ సింగ్‌లాల్ సూచించారు. బుధవారం పర్వతగిరిలో హైస్కూల్ విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులతో ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీఓ శంకర్‌నాయక్, ఎంఎస్‌ఓ లింగా రెడ్డి, ఎంపీటీసీ రాజు, హెచ్ఎం పాక రమేష్, ఏపీఓ సునీల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మాజీ సర్పంచ్

రాయపర్తి: మండలంలోని బురహాన్‌పల్లి గ్రామాభివృద్ధికోసం ప్రత్యేక దృష్టి సారించాలని మాజీ సర్పంచ్ సూదుల దేవేందర్ పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డిని బుధవారం కలిసి కోరారు. ఆయన వెంట రెంటాల గోవర్ధన్‌రెడ్డి ఉన్నారు.

ల్యాబర్తిలో జేసీబీతో తవ్వకాలు

రాయపర్తి(వర్ధన్నపేట): వర్ధన్నపేట మండలం ల్యాబర్తిలోని ఆకేరువాగులో ఇసుక అక్రమ రవాణా మొదలైంది. మట్టి తీసి ఇసుకగా మారుస్తూ జేసీబీతో తవ్వకాలు చేస్తున్నారు. ఆకేరువాగు పరిసర ప్రాంతాల్లోని భూముల్లో యథేచ్ఛగా తవ్వకాలు జరుపుతున్నా అధికారులు మాత్రం దృష్టి సారించడంలేదు. అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

పోస్టర్ తయారీలో శ్రీనిధికి ప్రథమ బహుమతి

చెన్నారావుపేట: ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా తెలంగాణ నేషనల్ గ్రీన్ కాప్ (ఎన్జీసీ) వరంగల్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోస్టర్ తయారీ పోటీలో స్థానిక సిద్దార్థ హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని ముదురుకోల శ్రీనిధి ప్రథమ స్థానం సాధించినట్లు హెచ్ఎం అండెం కర్ణాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు పాఠశాల ఆవరణలో బుధవారం విద్యార్థినిని అభినందించారు. జిల్లా స్థాయి ప్రథమ స్థానం పొందిన శ్రీనిధిని, గైడ్ టీచర్ గణేశ్‌లను డీఈఓ వాసంతి అభినందించించి ప్రశంసపత్రాలు, మెమోంటో అందించిందన్నారు. ఈ పోటీలో పాల్గొన్న సహస్ర, మానస, అక్షయ, లహరి, ధరణి, సహస్రలకు కూడా ప్రశంసపత్రాలు అందించారని చెప్పారు. అభినందించిన వారిలో ఉపాధ్యాయులు ఉన్నారు.

చెడు అలవాట్ల నుంచి యువతను రక్షించాలి

చెన్నారావుపేట: మద్యపానం, గంజాయి, డ్రగ్స్ అనే చెడు అలవాట్ల నుంచి యువతను రక్షించాలని ఉప్పరపల్లికి చెందిన కలామ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్సై గూడ అరుణ్‌కు బుధవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన అధ్యక్షుడు భాషామియా మాట్లాడుతూ గ్రామంలో యువత మద్యానికి, గంజాయి మత్తుకు అలవాటు పడుతున్నారని అన్నారు. ఎస్సై అరుణ్ మాట్లాడుతూ గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన, అసాంఘిక కార్యక్రమాలు చేపట్టినా చర్యలు కఠినంగా ఉంటాయన్నారు.ఫౌండేషన్ కార్యదర్శి మధూకర్, అశోక్, సతీష్, రాజేందర్, రవి, అశోక్ ఉన్నారు.

బొగ్గు గనుల వేలం రద్దు చేయాలి

నర్సంపేట : కేంద్ర ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత 60 బొగ్గు బ్లాక్‌లను వేలం వేయడానికి నిర్ణయం తీసుకుని ప్రైవేట్ వ్యక్తులకు బొగ్గు గనులు అప్పజెప్పాలని చూస్తుందని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు రమేశ్ ఆరోపించారు. పట్టణంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బొగ్గుగనులు ప్రైవేట్‌కు అప్పజెప్పడం వల్ల సింగరేణి సంస్థకు తీరని నష్టం అన్నారు. బొగ్గుగనులను నమ్ముకుని జీవనం సాగిస్తున్న గని కార్మికుల ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. ఎన్నికల ముందు బొగ్గు గనులను ప్రైవేట్‌పరం చేయమని తెలంగాణకు గుండెకాయ లాంటి సింగరేణి సంస్థను కాపాడుకుంటామని మాటలు చెప్పిన బీజేపీ నాయకులు ఈరోజు మాట్లాడకుండా ఉండడం సిగ్గు చేటన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 5న నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

ప్లాస్టిక్ సంచుల వాడకం ప్రమాదం



మాట్లాడుతున్న బెజ్జంకి ప్రభాకర్

నర్సంపేట : ప్లాస్టిక్ సంచుల వాడకం మానవాళి మనుగడకు పెను ప్రమాదమని స్వయంకృషి సంస్థ నిర్వాహకుడు, సమాజ సేవకుడు బెజ్జంకి ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో స్వయంకృషి సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల వాడక నిషేధ దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలబాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ప్లాస్టిక్‌తో పెను ప్రమాదమని, వస్త్రంతో తయారైన సంచుల వాడకాన్ని ప్రోత్సహించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయుడు కాంతారావు, పీఈటీ స్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయం

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

రాయపర్తి: ప్రజా సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మన ఊరు–మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా బుధవారం రాయపర్తి మండలంలోని రాగన్నగూడెం గ్రామాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ప్రవేశపెట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామంలో పర్యటించారు. ప్రజలకు కావాల్సిన సదుపాయాలు, తీసుకోవాల్సిన చర్యలు, ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మంచినీటి సౌకర్యాన్ని పరిశీలించారు. దరఖాస్తులను స్వీకరించిన అనంతరం అధికారులతో మాట్లాడి త్వరగా పరిష్కరించాలని సూచించారు. గ్రామంలో ఉన్న వనంవారిమాటు, నాగిరెడ్డి చెరువు కట్టల మరమ్మతుల గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా తిరిగి పరిశీలించారు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ రామ్మోహన్, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యానాయక్, మండలపార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, సోమనాథ ఆలయ చైర్మన్ తిరుమల కృష్ణమాచార్యులు, మహిళా అధ్యక్షురాలు ఊగ మునిత, పెండ్లి మహేందర్‌రెడ్డి, మాచర్ల ప్రభాకర్, సరికొండ కృష్ణారెడ్డి, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, ఏసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి

నర్సంపేట: దేశవ్యాప్తంగా గురువారం చేపట్టిన విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు దిడ్డి పార్థసారథి కోరారు. పట్టణంలో ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ, ఏబీఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ అసమర్థ ఎన్డీఏను రద్దు చేసి కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని, దేశవ్యాప్తంగా నీట్ పేపర్ ఆందోళన జరుగుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గు చేటన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే పరీక్షలు రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని డిమాండ్ చేశారు. బంద్‌కు ఏబీఎస్ఎఫ్ రాష్ట్ర, జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి గుర్రం అజయ్, ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రశాంత్, వినోద్, శ్రీకాంత్, రవీందర్, కృష్ణకర్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పార్థసారథి

బంద్‌లో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొనాలి

విద్యా సంస్థల బంద్‌లో ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల విద్యార్థులు, తల్లిదండ్రులు బంద్‌లో పాల్గొనాలని ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను రమేశ్ పిలుపునిచ్చారు. పట్టణంలోని ఓంకార్ భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి మార్త నాగరాజు, డివిజన్ కమిటీ సభ్యులు రాకేష్, సాంబారి అజయ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉద్యోగ రంగాల్లో రాణించాలి



బిట్స్ టెక్నికల్ స్కిల్స్ బుక్‌ను ఆవిష్కరిస్తున్న చైర్మన్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి

నర్సంపేట రూరల్ : మారుతున్న కాలానికి అనుగుణంగా పోటీ ప్రపంచంలో విద్యార్థులకు అవసరమైన నూతన సాంకేతికతను పెంపొందించుకుంటూ విద్యార్థులు వారి స్కిల్స్ మెరుగుపర్చుకొని ఉపాధి, ఉద్యోగ రంగాల్లో రాణించాలని బిట్స్ చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని లక్నెపల్లి శివారులోని బాలాజీ విద్యాసంస్థలో సీఎస్ఈ విభాగానికి చెందిన ఆచార్యులు ఆశిష్ లడ్డా రచించిన టెక్నికల్ స్కిల్స్ అనే పుస్తకాన్ని చైర్మన్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన జ్ఞానాన్ని అందించడానికి, క్యాంపస్ ప్లేస్‌మెంట్‌కు సంబంధించి ఐటీ పరిశ్రమల్లో ఉద్యోగం సాధించడానికి ఈ పుస్తకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో బిట్స్ ప్రిన్సిపాల్ వీఎస్ హరిహరన్, కళాశాల సెక్రటరీ రాజేశ్వర్‌రెడ్డి, అకడమిక్ కోఆర్డినేటర్ నారాయణ, ఏఓ సురేశ్, పుస్తకం సహ రచయిత దేవునూరి శరణ్య, సీఎస్ఈ విభాగాధిపతి బండి కృష్ణ, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ హెడ్ వసీ అహ్మద్ పర్వేర్, తదితరులు పాల్గొన్నారు.


సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కుమార్

పర్వతగిరి : వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు గ్రామాల్లో సదస్సులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ వర్షాలు మొదలు కావడంతో ప్రజలు సీజనల్ వ్యాధులకు గురయ్యే అవకాశం ఉన్నందున అధికారులు గ్రామాల్లో సదస్సులు ఏర్పాటు చేసి ఎలాంటి వ్యాధులకు ప్రజలు గురికాకుండా చూడాల్సిన బాధ్యత వైద్యాధికారులపై ఉందన్నారు. పీహెచ్‌సీలో పని చేస్తున్న వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో ఇక్కడికి ప్రజలు వచ్చి నిరాశతో వెనుతిరిగి ప్రైవేట్ హాస్పటల్స్‌కు వెళ్లాల్సిన దుస్థితి నెలకొందన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాలతో కుమ్మక్కై ప్రభుత్వ ఆస్పత్రులకు సక్రమంగా విధులు నిర్వహించడం లేదన్నారు. డాక్టర్లపై జిల్లా వైద్యాధికారులు పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ప్రభుత్వ ఆస్పత్రుల్లో సమయ పాలన పాటించని వైద్యాధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గీత కార్మిక సంక్షేమ సంఘం మండల కన్వీనర్ దొమ్మాటి వీరస్వామి, ఆర్ఎస్పీ నాయకులు రాపాక ప్రకాశం, దుబ్బారా సురేందర్, బానోతు పుణ్యానాయక్ పాల్గొన్నారు.

కబడ్డీ అసోసియేషన్ మండల కమిటీ ఎన్నిక



కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు

నర్సంపేట: పట్టణంలోని సిటిజన్స్ క్లబ్ ఆవరణలో మండల కబడ్డీ అసోసియేషన్ కార్యవర్గాన్ని బుధవారం జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి అబ్దుల్లాఖాన్, ఉపాధ్యక్షుడు రాంరెడ్డి, కోశాధికారి ముఖర్జీ, సహాయ కార్యదర్శి మల్లికార్జున్ పర్యవేక్షణలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముఖ్య సలహాదారులుగా ఎర్ర జగన్‌మోహన్‌రెడ్డి, నాడెం సాంబయ్య, గండి నర్సయ్యగౌడ్, అధ్యక్షుడిగా నల్ల శివశంకర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా పుల్లూరి స్వామిగౌడ్, సానబోయిన సారంగపాణి, కందికొండ రాజహంస, చుక్క రాజేందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్‌గౌడ్, సహాయ కార్యదర్శులుగా గూడెపు బిక్షపతి, వేముల వేణుగౌడ్, దార్ల రాజేందర్, నిమ్మల శ్రీనివాస్, కోశాధికారిగా కందుల స్వామిగౌడ్‌తో పాటు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నల్ల శివశంకర్‌రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట ప్రాంతంలో కబడ్డీ క్రీడలను అభివృద్ధి పరచడానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. భవిష్యత్‌లో కూడా కబడ్డీ క్రీడ మరింత అభివృద్ధి పర్చడానికి తోడ్పాటు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి గుండేటి రవీందర్‌గౌడ్, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ బానోతు దేవీలాల్, చెన్నబోయిన రామదాస్, కబడ్డీ కోచ్ రవికుమార్ పాల్గొన్నారు.

రైతులు అభిప్రాయాలు తెలపాలి



మాట్లాడుతున్న డీసీఓ సంజీవరెడ్డి

చెన్నారావుపేట: రైతు భరోసాపై రైతులు సలహాలు, సూచనలు ఇవ్వాలని డీసీఓ సంజీవరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సహకార సంఘం ఆవరణలో బుధవారం అత్యవసర సమావేశం సొసైటీ డైరెక్టర్ జంగిలి రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రైతు భరోసాపై రైతులు ఇచ్చే అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. రైతుభరోసా విషయంలో కూడా అభిప్రాయాలు తీసుకుంటున్నామన్నారు. సమావేశంలో నోడల్ ఆఫీసర్ కీరునాయక్, ఏఓ శశికాంత్, డైరెక్టర్లు మజ్జిగ రాంబాబు, మహ్మద్ బషీర్, ఇస్లావత్ గోపి, బానోతు పూల్‌శంకర్, రమాదేవి మహేందర్ రెడ్డి, మంజుల నారాయణరెడ్డి, సరిత వెంకటేశ్వర్లు, కవిత పాల్గొన్నారు.